# నాతిచరామి

ఇంద్రగంటి హనుమంతరావు

ఆడదానికి మగవాడికి మధ్య గల సంబంధం (తల్లి, చెల్లె మినహా) ఈ నాటికి నాకు 'పజిల్' గానే ఉండిపోయింది. పెళ్ళి అయాక కూడ మరొక మగవాడి కోసం ప్రాకులాడిన వాళ్ళని నేనెరుగుదును. అలాగే భార్యతో సుఖపడ్తూ, మరొక ఆడదానికోసం భార్యని వదిలేసిన మగవాళ్ళని చూశాను. కాని వాటికి కారణాలు మాత్రం నాకు అర్థం కాలేదు. అందులో 'సెక్స్'కి ఎక్కువ ప్రాధాన్యత వుందనుకొంటాను. మొగుడూ పెళ్ళాలు సజావుగా కాపరాలు చెయ్యక ఒకర్నుంచి ఒకరు దూరంగా వెళ్ళిపోవడం పోనీ లేచిపోవడం 'సైకలాజికల్ ఫాక్టర్' మాత్రం. కాక 'సోషల్ ఫాక్టర్' ఏమోనని నా అనుమానమే ఒకర్నొకరు అంటిపెట్టుకొని ఉండిపోయిన భార్యాభర్తల్లో ఒకరిమీదొకరికి ప్రేమాభిమానాలు మాత్రమే కాక ఒకరితో వొకరికి సాంఘికావసరం కూడా వుంది కదా. అవి ఉన్నత (moneyed class) తరగతికి ఒకరకం అయితే దిగువ తరగతికి ఇంకో రకం. మొగుడు పెళ్ళానికి 'సోషల్ డిఫెన్సు' గా వుండడం అన్నిచోట్లా వుంది.

నా మటుకు నాకు పెళ్ళాన్ని మాత్రమే ప్రేమించడం తెలుసు. ఆ స్థానంలో పార్వతి (నా భార్య) కాక వేరే సావిత్రి ఉన్నాకూడ అంతగానే ప్రేమించి వుందును. (ఇందుకు నాకు స్నేహితుల్లో భార్యావిధేయుడనే బిరుదుకూడా వుంది) కాని ఏం చేస్తాం. అది నా పాలిటి "వీక్‌నెస్" నన్ను ప్రతి శనివారం రైలెక్కించి ఇంటికి తరుముతూ వుంటుంది అటువంటి ఒక ప్రయాణంలోనే నేను వాడ్ని చూశాను. వాడు అందరిలాటి వాడు కాదు. ఏదో ప్రత్యేకత ఉండి వుండాలి. ఏమీ లేకపోతే వాడికోసం ఇద్దరు ఆడవాళ్ళు ఎందుకు కొట్టుకొంటారు? అందులో ఒకామె వాడి భార్య, మరొకామె పోటీదారు. వాడిలో వున్న ప్రత్యేకతేమిటో నేను పాఠకుల కుశాగ్రబుద్ధికే వదులుతాను.

ఆరోజు బయల్దేరిన కొద్ది సేపటికి చివాట్ల లాంటి మాటలు విన్పించాయి. నా వెనకాలవున్న నడవాలో కూచొని వుండటంవల్ల వాళ్ళునాకు కన్పించటంలేదు.

'ఇంతోయసొచ్చి నీకీయేటి బుద్ధులు? ఏరికైనా సెబితే నవ్వుతారు' ఆడామె గొంతు.

"ఉండేస్! నీ గొడవ తగ్గదా? పోతున్నాంగందా! ఇంకేటి కావాలి నీకు?" ఇది మగవాడి గొంతు.

'ఎదవపని చేసింది సాలక ఇసుగొకటా! పాడు మొగానికి సిగ్గెట్టినాదు కాదు భగవంతుడు. తాళి కట్టుండావు గనుక నా మీద ఇసుగు సూపిత్తన్నావు. ఆ 'ముండ' మీద నీకు కోపం ఎందుకొత్తాది? సీ,సీ, నీకు ఇస్సానం లేదు.'

వాళ్ళ గొడవతో సంబంధంవున్న మూడవమనిషి 'ఆ ముండ' అప్పటికి కొద్దిగా అర్థమయింది నాకు

"నీ కేటి తక్కువ సేసాను? కట్టపడి సంపాయిత్తన్నా పోషిత్తన్నా. ఇంతకన్నా ఇంకోరేం సేత్తారు మావా? నీకు అదిసేసిన ఎక్కువేటి? నేను సేసిన తక్కువేటి. నేన్నీకు కట్టం కలిగించలేదుగందా, నన్నెందుకింత ఉసురెడతన్నావు." గొంతుకలో బాధ ధ్వనిస్తోంది.

ఎవరో అక్కడ నిలబడ్డ వాళ్ళలా వుంది. అడిగారు.

"ఏంటమ్మా ఏమయింది: ఎందుకట్లా వాడ్ని అది పోనుకుంటావ"ని. జవాబుగా చెప్పిన ఆమె మాటలివి.

"సూడండి బాబూ! ఈడు నాకు తాళిగట్టిన మొగుడండి. నేనే కూలో నాలో సేసి నాల్గుబ్బులు సంపాయించి పోషిత్తన్నా. ఈడు హాయిగా ఇంటో కూకొని ఉండొచ్చు కదయ్యా! ఈదొంగనచ్చినోడికి అదెవత్తో దొరికింది. అంతేనండి దానితో ఎల్లిపోనాడు. సెప్పకుండా ఎల్లిపోతే నేనేటిసెయ్యాలి. ఎదికితే ఈనాటికి ఈడ కన్పించినాడండి ఇంటికి తీసికెదతన్నా ఇంతా సేసి ఈడికి ఆముండకాడ దొరికే సుఖమేం లేదండీ. అది ఏదో కూసింత సంపాయించుకొచ్చి ఈడికింత గంజి పోత్తందండి. నాకాడ వున్నపుడు బాగుండేవోడండి. దానికింతకంటే ఇంకేరుదొరకలేదు బాబయ్యా అయినా నా రాత బాగుంటె ఈడికీ ఎదవబుద్దెందుకు వుత్తది. ఈడికాడ గింజంత ఇస్సానం కూడలేదు బాబయ్యా! ఏమని చెప్పుకో మంటారు. అయినా ఇంక ఎల్లనియ్యనులెండి' ధీమాగా మాట్లాడింది.

నాకేదో కొత్తగా వుంది. ఇంటికి వెళ్ళగానే వాళ్ళిద్దరూ మళ్ళీ సుఖంగా వుంటారనే నేను విశ్వసిస్తున్నాను. ఎందుకంటే జరిగిపోయినదాన్ని తలుచుకొనే వాళ్ళెవరూ లేరు తక్కువ కులంలో. ఇటువంటివి ఎక్కువ కులాలవారయితే క్షమించరు. గతాన్ని మరిచిపోయే ప్రయత్నం చాల తక్కువమంది చేస్తారు కులాల్లో.

నాకు వాడ్ని చూడాలనే ఆసక్తి ఎక్కువయింది. లేచి, కాళ్ళు దాటుకొంటూ మెల్లిగా వెళ్ళి నడవాలోకి కాలు పెట్టి తల పక్కకి తిప్పాను.

నేను చూసినది నమ్మలేని నిజం.

వాడు వ్యాధిపీడితుడు. మందుల్ని లెక్కచేయక, మనుషుల్ని కుళ్ళించే కుష్టువ్యాధి అది.


**A Mine of Many Minerals**
**– and all for industries :**

What's your industry? Ceramics? Refractories? Then you can indent on our Ball clay and Fire Clay. Perhaps you own a glass industry or a foundry. Then you will do better with our Silica Sand of various fractions.

There is also Asbestos Fibre of various grades Dolomite in lumps for paints and fertilizers. Serpentine for Mosaic Tiles. Quartz of high purity for sodium Silicates. Limestone powder for glass industry and Plantations. Also mica insulation bricks for furnace lining. And, above all, enough iron ore for eport.

Why not ask for further details?

*MANAGING DIRECTOR*

**THE ANDHRA PRADESH MINING CORPORATION LIMITED.,**

( A WHOLLY STATE-OWNED UNDERTAKING )

11-5-401/1, RED HILLS, HYDERABAD-500004.

Telephones: 38401-3 Telegrams: MINICORP